M - 7

# సంగ్రహణాత్మక మదింపు - 1 - డిసెంబర్ 2021

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి :7) (గరిష్ఠ మార్కులు:80) (సమయం : 2.45 ని॥

మార్కులు: 60 పార్టు - ఎ సమయం: 2.15 ని॥

*విద్యార్థులకు సూచనలు:*

*1. మొదటి 15 ని॥లు ప్రశ్నాపత్రం చదివి, అర్థం చేసుకోండి.*

*2. పార్ట్ 'ఎ' కి సంబంధించిన సమాధానములను ప్రత్యేక సమాధాన పత్రంలో రాయండి.*

*3. పార్ట్ 'బి'లో సమాధానాలు రాసి, పార్ట్ 'ఎ' సమాధాన పత్రమునకు జతచేయాలి.*

* * *

*I. అవగాహన-ప్రతిస్పందన (20 మార్కులు)*

*అ) క్రింది పేరాను చదివి, ఐదు ప్రశ్నలు తయారుచేయండి.* *5×1=5*

బతుకమ్మ పండుగ తెలంగాణ వారికి ప్రత్యేకమైన పండుగ. ఈ పండుగకు పువ్వులు జతకలిపి ఎంతో అందాన్ని, ఆనందాన్ని పంచుతాయి. బతుకమ్మను పువ్వులతో పేర్చిన తరువాత భక్తితో ఆడవారు గౌరమ్మను పూజించడం మన సనాతన ఆచారం. అందరితో కలిసి ఆట పాటలతో బతుకమ్మ చుట్టూ తిరిగి ఎంతో సంబురంగా చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేస్తారు. ఈ బతుకమ్మ పండుగ జరిగే తొమ్మిది రోజులలో ఆడపిల్లలు చక్కగా అలంకరించుకొని ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు.

*ప్రశ్నలు:*

1.

2.

3.

4.

5.

[Turn Ove

https://www.telanganaboard.com

ఆ) క్రింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5x2=1(

కాకతీయ రాజ్యానికి తూర్పున ఉన్న కళింగులు కూడా రుద్రమదేవిని ఓడించలేకపోయారు దక్షిణాన ఉన్నది పాండ్య రాజ్యం. పాండ్య రాజు నెల్లూరుపై పోరాటానికి దిగి, కాకతీయుల సామంతుడైన మనుమసిద్ధిని ఓడించాడు. కాకతీయుల సైన్యం పాండ్య రాజు చేతిలో ఓడిపోయింది. కాని రుద్రమదే మరల సైన్యాన్ని తయారుచేసింది. మనుమసిద్ధి కుమారుడు కాకతీయ సేవల సహాయంతో మరల నెల్లూరున ఆక్రమించాడు. ఇట్లా నెల్లూరు ప్రాంతం తరచు చేతులు మారింది.

ప్రశ్నలు:

6. కళింగులు కాకతీయ రాజ్యానికి ఎటువైపున ఉన్నారు ?
7. కాకతీయుల సామంత రాజు ఎవరు ?
8. మనుమసిద్ధిని ఓడించిన రాజు ఎవరు ?
9. మరల సైన్యాన్ని ఎవరు తయారు చేసారు ?
10. తరచూ చేతులు మారిన ప్రాంతం ఏది ?

ఇ) క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి.

11. పరులకు సోదరులకు భూ
వరులకుఁగొనరాదు సర్వవశ్యము తా నె
వ్వరికిచ్చినఁ గోటి గుణో
త్తర వృద్ధి భజించు విద్య తన ధన మెపుడున్.

(లేదా)

ఆ కొన్న కూడె యమృతము
తా గొంకక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సో కోర్చువాడె మనుజుడు
తేకువ గలవాడె వంశతిలకుడు సుమతీ!

II. స్వీయ రచన-సృజనాత్మకత (40 మార్కులు)

స్వీయ రచన: (32 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి. 4x4

12. మనం వృద్ధులకు ఎలాంటి సేవలు చేయాలి ?

https://www.telanganaboard.com

13. కమలాకరుడి స్వభావం చిన్నప్పుడు ఎలా ఉంది ?

14. శేఖర్‌లో మార్పు రావడానికి కారణం ఏమిటి ?

15. డబ్బుతో ఏ యే మంచి పనులు చేయవచ్చు ?

*ఆ) క్రింది ప్రశ్నలలో ప్రతిభాగం నుండి ఒక ప్రశ్నకు పదేసి వాక్యాలలో జవాబులు రాయండి.* . *2×8=*

*(పద్యభాగం)*

16. తండ్రి కమలాకరుడిని ఏమని మందలించాడు ?

*(లేదా)*

అమ్మ జ్ఞాపకాలను కవి ఎలా తెలిపాడో సొంత మాటల్లో రాయండి.

*(గద్య/వచన భాగం)*

17. శతకసుధ పాఠంలోని మంచి విషయాలు కొన్నింటిని వివరించండి.

*(లేదా)*

నాయనమ్మ పాఠం ఆధారంగా నాయనమ్మ గొప్పతనం మీ సొంత మాటల్లో రాయండి.

*క్రింది ప్రశ్నల్లో ఒకదానికి సృజనాత్మక సమాధానం రాయండి.* *1×8=*

18. మొక్కలు నాటడం (హరిత హారం). యొక్క అవసరం ఏమిటో తెలుపుతూ, మిత్రునికి [illegible]

రాయండి. https://www.telanganaboard.com

19. చదువు, పాఠశాల మరియు మిత్రులకు సంబంధించిన ఐదు మంచి మాటలు రాయండి.

20. అమ్మ చేసే పనిలో మీరు ఎలా సహాయపడాలనుకుంటున్నారో చిన్న వ్యాసం రాయండి.

* * * * *